ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 4-1-2026 పేజీలు : 12



నడికూడ మండల సర్పంచ్ల ఫోరం

## అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్

4



# మళ్లీ ఎరువుల భారం

వరంగల్ జనవరి 3 :

అన్నదాతలకు ఎరువులు భారంగానే మారుతున్నాయి. యాసంగి ప్రారంభంలోనే రెండుసార్లు ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలం సీజన్లో అతివృష్టి, అనావృష్టితో ఇబ్బందులు పడ్డ రైతులకు పెరుగుతున్న ఎరువుల ధరలు మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయి. వానాకాలం సీజన్లో ఒకసారి ఎరువుల ధరలు పెరిగితే యాసంగిలో డీఏపీ, యూరియా మినహా అన్ని రకాల ఎరువుల ధర రూ.50 మేరకు పెంచారు. మరోవైపు యూరియా కొనుగోలుకు ప్రభుత్వం యాప్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగిలో 1.93 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 1.83 ఎకరాల్లో, మొక్కజొన్న 2135 ఎకరాలు, నువ్వులు 490 ఎకరాలు, పొద్దుతిరుగుడు 1107 ఎకరాలు, కందులు 375 ఎకరాలు, వేరుశనగ 35 ఎకరాలు, పెసర 81ఎకరాలు, చెరుకు 20ఎకరాలు, జొన్న నాలుగు ఎకరాలు, ఇతర పంటలు 6745 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేశారు. వరి ప్రధాన పంటగా 1.83 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందుకోసం 45312 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించనున్నారు.

మిగతా 6లో...

# ఓసి త్రీ బాంబ్ బ్లాస్టింగ్‌తో ఇల్లు ధ్వంసం కూలిన గోడలు

## పరశురాం పల్లిలో తప్పిన ప్రమాదం

## ఇంటిని పరిశీలించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్



గణపురం ప్రజాజ్యోతి జనవరి 03

గణపురం మండలంలోని ఓసి త్రీ గని బ్లాస్టింగ్ తో పరశు రాం పల్లి గ్రామంలో గోడలు కూలి ఇల్లు పాక్షికంగా ధ్వంసమయింది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జరిగిన బాంబు బ్లాస్టింగ్ వల్ల పరశురాం పల్లి గ్రామానికి చెందిన

# నర్సంపేటలో ఘనంగా చదువుల తల్లి

# సావిత్రిబాయి పూలే 195వ జయంతి

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట జనవరి 3 (ప్రజా జ్యోతి)**
నర్సంపేట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ హైస్కూల్, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయనీయులతో కలిసి బీసీ సంక్షేమ వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు, డఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్ లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయులరాలైన సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించిన ఢఫోడిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్, బాలాజీ మహిళా కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సావిత్రిబాయి పూలే దంపతులు 180 సంవత్సరాల క్రితం వేసిన విద్య పునాదులే నేటి మహిళా స్వేచ్ఛకు ప్రధాన కారణం అని కులాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కరస్పాండెంట్ చింతల నరేందర్ మాట్లాడుతూ మహిళల సాధికారతకు తల్లి సావిత్రిబాయి పూలే నిలువెత్తు రూపం దేశంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక



సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢ నమ్మకాల నిర్మూలనను రూపుమాపటం కోసం శ్రమించిన వీరనారి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, డఫోడిల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల నరేందర్, బాలాజీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రాంరాజ్, బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, మారపాక రమేష్ ముదిరాజ్, మహిళా ఉపాధ్యాయనీయులు రీటా, ఇందుమతి, శశికళ, విజయలక్ష్మి, కిరణ్మయి, అనుష, మౌనిక, జుబేదా బేగం, బీసీ సంఘం నాయకులు గుంటుక రాజ్ కుమార్, తడిగొప్పుల ప్రవీణ్, సురేష్, విష్ణు, రవీందర్, సంతోష్, కిషోర్, మధు, రవి కుమార్ లతో పాటు ఉపాధ్యాయనీయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లాగా మార్చడానికి కృషిచేయాలి

### - డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్

**వరంగల్ సిటీ, జనవరి 03(ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల ప్రకారం జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ శనివారం ఎంజీఎం వద్ద గల జిల్లా క్షయ నియంత్రణ పరీక్షల కేంద్రం (డిటిసిఓ) లో జరుగుచున్న కార్యక్రమాలను పరిశీలించి వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని, దీని లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు రావడం, రాత్రిపూట చలి జ్వరం రావడం, ఆకలి లేకపోవడం బరువు తగ్గడం, తెమడలో రక్తం రావడం, నీరసంగా ఉండడం, బలహీనంగా ఉంటుందని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎంజీఎం సీకేఎం, వర్ధన్నపేట, నర్సంపేట ప్రభుత్వ దవఖానలో వైద్య సిబ్బంది ద్వారా సరియైన నిర్ధారణ పరీక్షలు ట్రూ నాట్ టెస్ట్, సి బి నాట్ టెస్టులు చేసి క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా దానికి సంబంధించిన మందులను ప్రతినెల ఇస్తూ వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తారని అన్నారు. వ్యాధిగ్రస్తులకు నిశ్చయ్ పోషణ యోజన కింద వారి ఆరోగ్య అవసరాల పోషణ నిమిత్త బత్యము ప్రభుత్వము ఇస్తుందని తెలిపినారు. ప్రజలు



క్షయవ్యాధిని అంతం చేయడానికి తమ వంతు కృషి చేయాలని లక్షణాలు ఉన్న వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయం పొందాలని, వ్యాధి విస్తరించకుండా దగ్గిన, తుమ్మిన ప్రతిసారి నోటికి రుమాలు లేదా మాస్క్ ధరించాలని కనీసం చేతిపై భాగము మడిచి అడ్డుపెట్టుకోవాలని తెలిపినారు. సాధ్యమైనంత వరకు గాలి వెలుతురు ఉన్న ప్రదేశాలలో ఉండాలని వరంగల్ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చడానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు వైద్య ఆరోగ్యశాఖ సమన్వయముతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాషిని ఎస్ టి ఎస్, రంజిత్, శ్రీధర్, ఎస్ టి ఎల్ ఎస్, ధర్మరాజు ఫార్మసిస్ట్, వేణుగోపాల్ లాబ్ టెక్నీషియన్, టీబి సూపర్వైజర్ సంకీర్త, మాధవి, నరేష్, అశోక్ మరియు క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 03(ప్రజాజ్యోతి):**
నగరంలోని రంగశాయిపేటలో గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ (వరంగల్ తూర్పు) డిగ్రి కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక మరియు అధ్యాపకులు, విద్యార్థులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రి సేవలను, ఎదుర్కొన్న అవమానాలను, మహిళల విద్యకు



చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పూలే సేవలను కొనియాడూతూ ఉపన్యాసమిచ్చారు. పాటలు పాడారు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విభాగంవారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువులతల్లి సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**వెంకటాపురం,జనవరి 3 (ప్రజాజ్యోతి) :**
దేశంలో మహిళ విద్యకు నాంది పలికిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని చక్రి మీసేవ ప్రాంగణంలో మీసేవ నిర్వాహకురాలు చిట్యాల రోజా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి



మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలు,శూద్రులు,దళితులు చదువుకోకూడదనే కఠినమైన ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటినీ చేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని చరిత్రలో అక్షరాలు తెలియని అణగారిన బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించిన మహోన్నత యోధురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. అణిచివేత అవమానం,అపహస్యం వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ కూడా సమానత్వం,మానవత్వం,న్యాయం అనే విలువల కోసం ఆమె అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. చదువు అనేది కుల,లింగ వివక్ష నుంచి విముక్తి పొందే ఆయుధం. ఇలాంటి పోరాటాల ఫలితంగానే మహిళలు,దళితుల చదువు,వితంతువుల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ముఖ్యంగా స్త్రీ జాతి హక్కుల కోసం సంఘసంస్కర్తగా అంటరానితనం,సమ సమాజ స్థాపన కోసం ఆలు పెరగని పోరాటం చేశారని అన్నారు. నేటి ఆధునిక భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి ముఖ్య కారణం పూలే దంపతులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనీ శ్రీరామ్ మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో చీరలు,దుప్పట్లు పంపిణీ

**వెంకటాపురం,జనవరి 3 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలోని,గ్రేస్ సర్వీస్ సొసైటీ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో రాక్ చర్చి ఆవరణలో శనివారం నిరుపేదలైన రెండు వందల మంది వితంతువులకు చీరలు,దుప్పట్లు బీసీ మర్రిగూడెం సర్పంచ్ ఎస్ రాజేశ్వరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జిఎస్ఎస్ చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కాల ప్రసాద్,సత్యానందం, నతానియల్, నెహెమ్యా,కృపానిది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే ఆశయాలను కొనసాగించాలి

**రఘునాథపల్లి, జనవరి 3( ప్రజాజ్యోతి)**



రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దా శనివారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రి భాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో ముఖ్యంగా స్త్రీల విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి భాయ్ పూలే అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు జీడికంటి నాగరాజు, వార్డు సభ్యులు ఎడ్ల భార్గవి, మారపాక ఇందిరా, సింగాపురం అఖిల్, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**పలిమేల జనవరి 3 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండలం లోని పంకెన గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహాత్మ జ్యోతి బాయ్ పూలే మరియు సావిత్రి బాయి పూలే మహిళల విద్య పై చేసిన కృషి ఈరోజు భారతదేశంలో మహిళలు అత్యున్నత స్థానంలో అన్ని రంగాల్లో రాణించడానికి కారణమైందని వారి ఆశయాల సాధనకు ఇప్పుడు ప్రతి విద్యార్థి కృషి చేయాలని తద్వారా మహిళలు అన్ని రంగాల్లో ఇంకను అత్యున్నత స్థానాలకు చేరుకోగలరని విద్యార్థులకు తెలియజేసిన తదనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి మహేశ్వరి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి మహేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓసి త్రీ బాంబ్ బ్లాస్టింగ్ తో ఇల్లు ధ్వంసం కూలిన గోడలు

## పరశురాం పల్లిలో తప్పిన ప్రమాదం

## ఇంటిని పరిశీలించిన సర్పంచ్ సాంబయ్య యాదవ్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 03**



గణపురం మండలంలోని ఓసి త్రీ గని బ్లాస్టింగ్ తో పరశురాం పల్లి గ్రామంలో గోడలు కూలి ఇల్లు పాక్షికంగా ధ్వంసమయింది. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో జరిగిన బాంబు బ్లాస్టింగ్ వల్ల పరశురాం పల్లి గ్రామానికి చెందిన బేతి మల్లక్క ఇంటి గోడలు కూలిపోగా పాక్షికంగా ఇల్లు ధ్వంసమయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గతంలో కూడా బ్లాస్టింగ్ వల్ల పలుమార్లు ఇండ్ల గోడలకు బీటలు బారయి. ప్రమాద విషయం తెలుసుకున్న పరశురాం పల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, కార్యదర్శి మదన్ లు మల్లక్క ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల గ్రామంలోని ఇండ్లు ప్రమాదం అంచున ఉన్నాయని గతంలో పలుమార్లు కూడా గోడలు కూలిపోయాయని అన్నారు. ఈ విషయమై సింగరేణి జీఎంకు , స్థానిక తాసిల్దార్ కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. గోడలు కూలి ఇల్లు ధ్వంసమైన మల్లక్క కుటుంబానికి సాయం అందించాలని సింగరేణి అధికారులకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గోడలు కూలిన ఇంటిని ఆర్ ఐ దేవేందర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

# ఇందిరమ్మ మహిళా మైనారిటీ యోజన, రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీస్ టి.జి.ఎం.ఎఫ్.సి ఆర్థిక సహాయ కింద, ఫఖీర్, దూదేకుల, ఇతర దుర్బల ముస్లిం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన (మహిళలకు మాత్రమే), రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం ద్వార మోపెడ్లు,బైకులు, ఈ–బైకులు పంపిణీ ద్వార ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి డా. బి. విక్రమ్ కుమార్ తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన జిల్లాలలో మైనారిటీ మహిళలకు (వితంతువులు, విడాకులు పొందినవారు, అనాధలు) మహిళలకు మాత్రమే ఒక్కసారిగా 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించబడునని, ఈ పథకం కింద చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు మొదలైన వాటికి ప్రోత్సాహం అందించబడునని, రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే అర్హత కలిగిన మైనారిటీ లబ్ధిదారులకు మోపెడ్‌లు, బైక్, ఈ బైక్ రూపంలో ఒకేసారి గ్రాంట్ ద్వారా ఆర్థిక సహాయం అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూపాయలు1,00,000 విలువ గల మోపెడ్, బైక్, ఈ–బైక్ ఉచితంగా పంపిణీ మంజూరు చేయబడునని తెలిపారు.

జనగామ జిల్లాలో అర్హత, ఆసక్తి కల వారు ఓ.బి.ఎం.ఎం.ఎస్ ఆన్ లైన్ పోర్టల్ దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జనవరి 5 నుండి10 వ తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు. అర్హతా ప్రమాణాలు దరఖాస్తుదారు ఫఖీర్, దూదేకుల, దుర్బల ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు సంవత్సరానికి 1,50,000, పట్టణ ప్రాంతాలకు సంవత్సరానికి 2,00,000, చిరునామా రుజువుగా దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఆహార భద్రతా కార్డును జతపరచాలని, దరఖాస్తుదారుడి వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, వయస్సు రుజువుగా ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరని తెలిపారు. దరఖాస్తుదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, మోపెడ్‌లు, బైక్, ఈ– బైక్ రూపంలో ఒకేసారి గ్రాంట్ ఒక కుటుంబానికి మాత్రమే ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాలుగా మైనారిటి కార్పొరేషన్, ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని, ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ అధికారి డా.బి.విక్రం కుమార్ తెలిపారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**- జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెంసాయి డిమాండ్**



**వెంకటాపురం,జనవరి 3 (ప్రజాజ్యోతి):**
ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కొమరం భీమ్ కాలనీ ఆదివాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సాయి పాల్గొని మాట్లాడుతూ..ఆదివాసులను విద్యా రంగంలోముందుకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన లా..కాలేజి ఏర్పాటు చేస్తే ఆదివాసులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఆదివాసులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక స్తోమత సరిపోక చదువుకోవాలంటే వెనకడుగు వేస్తున్నారని,అలా ఏజెన్సీ గ్రామాలలో ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. అలాగే ఆదివాసులకు వారి యొక్క హక్కులు,చట్టాలను తెలుసుకోవాలంటే ఖచ్చితంగా భద్రాచలం కేంద్రంగా లా కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు.ఇందులో భాగంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మరో కొత్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో బాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య శిబిరం

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 03 (ప్రజాజ్యోతి) :**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 01 నుండి జనవరి 31లలో భాగంగా శనివారం జనగామ జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయం జనగామ లో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్లకు హెల్త్ చెకప్, రక్త పరీక్షలు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ రవాణా అధికారి, డి.ఎం.హెచ్.ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, ఏఎం విఐ లు మహేష్ గౌడ్, శ్వేత వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేయాలి

**వర్ధన్నపేట, జనవరి 3 ప్రజా జ్యోతి**



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడాతూ రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సన్నాహక సమావేశంలో పలు అంశాలపై చర్చించి, ఎలక్షన్లో ఏలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలో చర్చించారు. ప్రతి కార్యకర్త మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాడిపెల్లి రాజేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, నాయకులు పెదూరి రాజకుమార్, మల్లెపాక అనిల్, సోమేశ్వరరావు, వడ్లకొండ మణిదీప్, బానోత్ సంపత్, వినోద్, దేవేందర్, గిరిప్రసాద్, శ్యామ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్



పరకాల,జనవరి 03, (ప్రజా జ్యోతి): పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నార్లపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్ ను నడికూడ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పెండ్లి లక్ష్మి, కార్యదర్శిగా కొంగటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రాజు జగత్ ప్రకాష్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామితో పాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన పదాధికారులను అభినందిస్తూ మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## వల్భాపూర్ గ్రామంలో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందించిన గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత

ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజాజ్యోతి) ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉపసర్పంచ్ అంబాల అనిల్ ఆధ్వర్యంలో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సర్పంచ్ పొనగంటి శ్వేత చేతుల



మీదుగా బహు మతులు అందజేశారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ఐక్యత, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి ఎస్ నవీన్ రెడ్డి, పొనగంటి రత్నాకర్ రావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### పాఠశాల వ్యవస్థాపకులు నాడిపెల్లి ప్రభాకర్ రావు

ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజా జ్యోతి) ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో భారత దేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు స్త్రీ విద్యా పితామహి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపట్టారు సావిత్రిబాయి పూలే మహిళల విద్యాభివృద్ధికి సామాజిక సమానత్వానికి చేసిన సేవలను ఈ సందర్భంగా వ్యక్తం కొనియాడారు. నేటి నూతన యుగములో ఆడపిల్లలు విద్యాలో ముందుకు వెళ్లి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం నాడిపెల్లి ప్రభాకర్ రావు, సుధీర్ రావు, షహనాజ్ రాని, శ్వేత, అసిఫా, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని



విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హసన్‌పర్తి మండల ఉప సర్పంచుల ఫోరం కమిటీ ఏర్పాటు



హసన్‌పర్తి,జనవరి-03(ప్రజాజ్యోతి): వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు తంగెలపల్లి తిరుపతి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామపంచాయతీల ఉప సర్పంచులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండల ఉప సర్పంచుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఫోరం అధ్యక్షునిగా సుధనపల్లి ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్‌ను,ఫోరం ఉపాధ్యక్షులుగా మల్లారెడ్డిపల్లి ఉప సర్పంచ్ ఒంటెల కుమారస్వామిని, ఫోరం కార్యదర్శిగా హెచ్‌సీఎన్ తండ ఉప సర్పంచ్ నునావత్ అనిల్ నాయక్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటు సందర్భంగా సహకరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజుకు, వరంగల్ అర్బన్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కేఆర్ దిలీప్‌రాజుకు, వర్ధన్నపేట యువజన విభాగం అధ్యక్షులు ఆవుల పవన్‌కు, అలాగే తొమ్మిది గ్రామాల ఉప సర్పంచులకు ఫోరం సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

"విజయవాడ కనకదుర్గమ్మ"ను దర్శించుకున్న

## నాయిని భరత్-అఖిల దంపతులు..!

సంగెం,జనవరి03(ప్రజాజ్యోతి):



దేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ విజయవాడ కనకదుర్గ అమ్మవారిని శనివారం రోజున తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ అఖిల దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు భరత్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందేశారు. వారి వెంట బిసి రాష్ట్ర నాయకులు ఉన్నారు

## జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం

గణపురం ప్రజాజ్యోతి జనవరి 03



జ్యోతిబాపూలే జతి వేడుకలను పురస్కరించుకొని శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిఇఓ రాజేందర్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయినిలను ఘనంగా సన్మానించారు. గణపురం మండలం నుండి టి రజిత పీఎం శ్రీ మోడల్ స్కూల్ గణపురం, కే సరిత ఫిజికల్ డైరెక్టర్ గణపురం ఉన్నత పాఠశాలల,కు చెందిన ఉపాధ్యాయినిలను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

**సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**ఘనంగా అక్షరాభ్యాసం విహెచ్ ఎన్ డి కార్యక్రమం**

గణపురం ప్రజాజ్యోతి జనవరి 03



ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ఆధ్వర్యంలో బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం మూడవ నెంబర్ అంగన్వాడీలో వీ హెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇందిర, శ్రావణి, దేవకమ్మ, వెంకటరమణ లతో పాటు ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివి

**ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్**

గణపురం ప్రజాజ్యోతి జనవరి 03



గణపురం మండల కేంద్రం లో సావిత్రి భాయి పూలే సేవలు మ ర ు వ లే ని వ ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ అన్నారు. శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయిని స్వర్ణలత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జలంధర్ శ్రీధర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను కలిసిన అర్చక సంఘాల నేతలు

## అర్చక ఉద్యోగ సమస్యలపై సుదీర్ఘంగా విన్నవింపు



**హనుమకొండ జనవరి 03 (ప్రజా జ్యోతి)**

వరంగల్ హరిత హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్, రాష్ట్ర డైరెక్టర్ డా. ఎస్. హరీష్‌లను తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ నాయకులు కలిసి అర్చక ఉద్యోగ సమస్యలను వివరించారు.గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు పొందుతున్న అర్చకులకు గత మూడు నెలలుగా వేతనాలు రాలేదని తెలియజేయగా, డైరెక్టర్ హరీష్ వెంటనే స్పందించి టోకెన్ నంబర్లను ఫైనాన్స్ శాఖకు పంపాలని ఆదేశించి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానీయతో మాట్లాడి వేతనాలు త్వరగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. జీఓ 121 రద్దు చేసి తాత్కాలిక అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తెలంగాణకు ప్రత్యేక దేవాదాయ శాఖ చట్టం రూపొందించి 'ఒకే శాఖ – ఒకే వేతన విధానం' అమలు చేయాలని సంఘ నేతలు కోరారు. అలాగే దూపదీప నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి పే స్కేల్స్ అమలు చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్చక ఉద్యోగుల గ్రాట్యుటీని రూ.2 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వస్తువుల కొనుగోలు, సేవల వినియోగంలో

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

## - చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్

**హసన్‌పర్తి, జనవరి 3(ప్రజాజ్యోతి):**

జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్‌పర్తిలో వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. వినియోగదారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో భీమారం శ్రీ సాయి జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వినియోగదారుల సమాచార కేంద్రం, హసన్‌పర్తి చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు ప్రొఫెసర్ ఠాగూర్ రతన్ సింగ్ పర్యవేక్షణలో విద్యార్థినీలకు వినియోగదారుల ప్రాముఖ్యత, హక్కుల పరిరక్షణ, నగదు రహిత లావాదేవీలు, న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరీక్షలో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిని కసరబోయిన సృజన, ద్వితీయ బహుమతిని ఆవుల దీక్షిత సాధించగా, ఠాగూర్ రతన్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌లు, పతకాలు అందించారు. ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ వస్తువుల కొనుగోలు, సేవల వినియోగంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ఠ చిల్లర ధర కంటే అధికంగా విక్రయిస్తే ప్రశ్నించాలని, వస్తువుల




నాణ్యతను పరిశీలించి అవసరమైనదే కొనుగోలు చేయాలని, తూనికలు–కొలతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇటీవలి కాలంలో దూరవాణిజ్యం పెరిగిన నేపథ్యంలో మోసాలు జరుగుతున్నాయని, ఇలాంటి సందర్భాల్లో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయిస్తే న్యాయం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం విజిలెన్స్ కమిటీ సభ్యులు బండ కాళిదాసు, వరంగల్ జిల్లా నియోజకవర్గ సమాచార కేంద్రం ఆర్థిక కార్యదర్శి చేరాల సర్వేశం, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆకుతోట శాంతారామ్, కర్ణ కళాశాల చైర్మన్ కేదాసి వెంకటేశ్వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మర్యాదపూర్వకంగా మెదలాలని డీసీపీ ధార కవిత

## డీసీపీ దార కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్




**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజాజ్యోతి)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా మెదలాలని సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత అన్నారు. శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఆమెకు ఎస్సై అక్కినే పెల్లి ప్రవీణ్ కుమార్ పుష్పగుచ్ఛమిచ్చి పోలీస్ వందనంతో స్వాగతం పలికారు అనంతరం కాజీపేట ఏసీపి పింగిలి ప్రశాంత్ రెడ్డి తో పాటు ఆవరణంలో మొక్కను నాటారు సిబ్బందితో మాట్లాడుతూ, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా చెప్పమన్నారు. ఆమె మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై మన్ననలు పొందాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహణ, విధులు, రికార్డుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. ఇన్స్పెక్షన్ లో భాగంగా కేసుల రిజిస్టర్లు, జనరల్ డైరీ, సీసీటీవీ నిర్వహణ, వాహనాల రికార్డులు, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను డీసీపీ కవిత పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో మరింత క్రమబద్ధత పాటించాలని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిబద్ధతతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహించినందుకు సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పొగమంచులో ప్రయాణాలు ప్రమాదకరం

## ఎస్సై సాయి బాబు



**వర్ధన్నపేట, జనవరి 3 ప్రజా జ్యోతి**

ప్రస్తుతం వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరిగిన నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ, దట్టమైన పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలను వీలైనంత వరకు వాయిదా వేసుకోవాలని సూచించారు. మంచు సమయంలో అతివేగంగా వాహనాలు నడపరాదని, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి ఫాగ్ లైట్లు వినియోగించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణిస్తే వాహన బ్రేకులు, లైట్లు, టైర్లను ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, అజాగ్రత్త ఓవర్‌టేకింగ్‌కు దూరంగా ఉండాలని ఎస్సై సాయిబాబు విజ్ఞప్తి చేశారు.

# పి.ఆర్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరణ




**కొడకండ్ల, జనవరి 03 (ప్రజాజ్యోతి) :**

పి.ఆర్.టి.యు. టి.ఎస్ కొడకండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో 2026 – నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జెడ్పిహెచ్‌ఎస్ కొడకండ్లలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియట్ ప్రెసిడెంట్ యన్. అశోక్ రెడ్డి, పి.ఆర్.టి.యు.టి.ఎస్ కొడకండ్ల మండల అధ్యక్షుడు గడ్డం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస చారి, రాష్ట్ర సెక్రటరీ జి. వేణు, జిల్లా బాధ్యులు యం. ప్రభాకర్ రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు పి. ఉమేష్, మండల సెక్రటరీ ఖాజ మొహినుద్దీన్, సీనియర్ సభ్యులు దోర్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పి.ఆర్.టీ.యు.టీ.ఎస్ కొడకండ్ల మండల శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ధర్మసాగర్, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి)**

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటే శ్రీనివాస్ తల్లి వెంకమ్మ మరణవార్త తెలుసుకున్న వెంటనే వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసానికి చేరుకుని వెంకమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గంటే శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక విన్నూ తండ్రి చిలుక దయాకర్ ఇటీవల మృతి చెందగా నేడు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వారి నివాసానికి చేరుకుని చిలుక దయాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందకార జాతులకు విద్యాజ్యోతి వెలిగించిన మాత సావిత్రిబాయి పూలే

**-డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా 195వ జయంతి వేడుకలు**

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**హసన్‌పర్తి,జనవరి 3(ప్రజాజ్యోతి) :** అందకారంలో మగ్గుతున్న జాతులకు విద్య అనే విప్లవ జ్యోతిని వెలిగించిన మహనీయురాలు మాత సావిత్రిబాయి పూలే అని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. శనివారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని హసన్‌పర్తి మండలం దేవన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో, అలాగే హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయంలోని పూలే దంపతుల విగ్రహాల వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, బాలికల విద్యకు మార్గదర్శకురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని అన్నారు. మహిళలకు, అట్టడుగు వర్గాలకు విద్యా హక్కులు లేని కాలంలో సమాజపు కట్టుబాట్లను ఎదిరించి పాఠశాలలను ప్రారంభించిన ధైర్యశాలినిగా ఆమె చరిత్రలో నిలిచారని చెప్పారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మానవతామూర్తిగా, మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించిన



మహనీయురాలిగా సావిత్రిబాయి పూలే గుర్తింపు పొందారని తెలిపారు. ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి విద్యా, సామాజిక సంస్కరణల కోసం సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పూలే దంపతుల ఆశయాలను కొనసాగించడమే లక్ష్యంగా ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# సమాజాన్ని మేల్కొలిపిన ధైర్యస్వరమే సావిత్రిబాయి పూలే

**దళిత రత్న చిలుక రవీందర్**

**ధర్మసాగర్, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి)** భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, చదువుల తల్లిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే సమాజాన్ని మేల్కొలిపిన ధైర్యస్వరమని డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, దళిత రత్న చిలుక రవీందర్ అన్నారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గడ్డం నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక ఆంక్షలు, అవమానాలు, అపహాస్యాలను ఎదుర్కొంటూ విద్యే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్యశాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని ఆయన పేర్కొన్నారు. అణచివేత కాలంలోనూ సమానత్వం, మానవత్వం, న్యాయం విలువల కోసం ఆమె అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా అనాథలు, వితంతువులు, రోగుల సేవలో పాల్గొని ఉపాధ్యాయ వృత్తికి మానవీయ విలువలను జోడించిన మహానుభావురాలని కొనియాడారు. ప్లేగు వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలిన సమయంలోనూ రోగులకు సేవలందిస్తూ ప్రాణత్యాగం చేసిన సావిత్రిబాయి పూలే త్యాగం అపూర్వమని చెప్పారు. నిజమైన విద్య ఆయుధమని, స్త్రీ విద్యే సామాజిక విప్లవమని ఆమె జీవితం



ద్వారా నిరూపించారని పేర్కొన్నారు. నేటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేను కేవలం చారిత్రక వ్యక్తిగా కాకుండా వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యతకు ప్రతీకగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళల సమక్షంలో ఉపాధ్యాయులు, మెరిట్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సిట్టోజు మంజుల, చట్ల రమేష్ గౌడ్, గంప రవళి, ఉషారాణి, పి. రాజేందర్, బొడ్డు నిఖిల్, ఎస్. ప్రభాకర్, గోపాలకృష్ణ, ఆజాం, సాయిరాం, అక్షయ్, అజాత్, అఖిల్, బాబురావు తదితరులు పాల్గొనగా, ధర్మసాగర్ గ్రామ యువత, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి : ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి

**ధర్మసాగర్, డిసెంబర్ 03(ప్రజాజ్యోతి)** పాఠశాల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే



జయంతి పురస్కరించుకొని "విద్యాసదస్సు"కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా ధర్మసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతిహాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో అభివృద్ధి విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రస్తుత ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వాములు అవుతూ నిత్యం పాఠశాల కు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని అన్నారు. ఇదే పాఠశాలలో 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థి మాచర్ల ఏలియా మాట్లాడుతూ చదువుకున్న రోజులను , తన గురువుల సేవలను గుర్తు చేసుకుంటూ గ్రామంలోని యువత , ఇతర పెద్దలను కలుపుకొని పాఠశాల మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తారని అన్నారు. ఆరవ వార్డు మెంబర్ చిలుక ప్రతిభ అలాగే వార్డ్ మెంబర్ ఉల్లెద్దులసభ్య సభ్య స%శీ%భ్య ఇదే పాఠశాలలో వారి పిల్లల చేర్పినాక వారు విద్యా ప్రగతి సాధించారని పాఠశాల తల్లుల కమిటీ సభ్యులగా పాఠశాలకు, పిల్లల శ్రేయస్సుకు వారి తోడ్పాటు అందిస్తామని అన్నారు. వీరంతా పాఠశాల పరిసర ప్రాంతాలను కలియతిరిగి, పాఠశాల వసతులను పెంచేందుకు కావలసిన ప్రాథమిక ప్రణాళికలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువత, పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రామకృష్ణ, బాలుర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, సురేష్ తదితరులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ఎరువుల భారం

- **యాసంగి సీజన్ ప్రారంభంలోనే రెండుసార్లు పెరిగిన ధరలు**
- **జిల్లా రైతులపై రూ.8 కోట్ల భారం**
- **యాసంగి సాగు 1.93 లక్షల ఎకరాలు**



**వరంగల్ జనవరి 3 :** అన్నదాతలకు ఎరువులు భారంగానే మారుతున్నాయి. యాసంగి ప్రారంభంలోనే రెండుసార్లు ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలం సీజన్లో అతివృష్టి, అనావృష్టితో ఇబ్బందులు పడ్డ రైతులకు పెరుగుతున్న ఎరువుల ధరలు మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయి. వానాకాలం సీజన్లో ఒకసారి ఎరువుల ధరలు పెరిగితే యాసంగిలో డీఏపీ, యూరియా మినహా అన్ని రకాల ఎరువుల ధర రూ.50 మేరకు పెంచారు. మరోవైపు యూరియా కొనుగోలుకు ప్రభుత్వం యాప్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో యాసంగిలో 1.93 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో వరి 1.83 ఎకరాల్లో, మొక్కజొన్న 2135 ఎకరాలు, నువ్వులు 490 ఎకరాలు, పొద్దుతిరుగుడు 1107 ఎకరాలు, కందులు 375 ఎకరాలు, వేరుశనగ 35 ఎకరాలు, పెసర 81ఎకరాలు, చెరుకు 20ఎకరాలు, జొన్న నాలుగు ఎకరాలు, ఇతర పంటలు 6745 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేశారు. వరి ప్రధాన పంటగా 1.83 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందుకోసం 45312 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించనున్నారు.

### యూరియా మినహా అన్నీ..

జిల్లాలో యాసంగి సాగుకు సంబంధించి 1.93 లక్షల ఎకరాల్లో వేసే పంటలకు ఎరువులు 45312 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. ఇందులో యూరియా 23128 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3562 మెట్రిక్ టన్నులు, ఎన్‌పీకేఎస్ 12211 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4885 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 1526 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనాలు వేశారు. యూరియా మినహా అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరుగుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు యాసంగిలో ఎరువుల భారం ముందే మొదలైంది. డీఏపీ ధర ప్రస్తుతం పాత ధర 50 కిలోల బస్తాకు రూ.1429 సబ్సిడీ మినహాయిస్తే రూ.267 రైతులకు ఇస్తున్నారు. అలాగే ఉంది. మిగతా ఎరువుల బస్తాలపై రూ.50 పెరిగాయి. 20:20:13 ప్రస్తుతం రూ.1450 నుంచి రూ.1500లకు చేరింది. 14:35:14 ప్రస్తుతం రూ.1900 నుంచి రూ.1950లకు, 28:28:0 ప్రస్తుతం రూ.1850 నుంచి రూ.1900లకు చేరింది. పొటాష్ రూ.1700 నుంచి రూ.1800 పెరిగింది. యాసంగిలో కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగానే ఉంటుంది. దీంతో రైతులకు అదనంగా రెండుసార్లు పెరిగిన ధరలతో రూ.8 కోట్ల వరకు భారం పడుతుంది. ముడి సరుకుల ధరలు పెరగడంతోనే ఎరువులపై పడ్డ భారం రైతులు మోయాల్సి వస్తుంది.

### యాసంగి సాగుకు ధోకా లేదు...

మెట్ట ప్రాంతమైన జిల్లాలో సమృద్ధిగా కురిసిన వర్షాలతో యాసంగి సాగుకు ఢోకా లేదనే భరోసాతో ఉన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభంలో వర్షాలు కురవక రైతులు ఇబ్బందులు పడ్డారు. అల్పపీడన ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలు సిరిసిల్ల, వేములవాడ మూలవాగులు ఉధృతంగా ప్రవహించడంతో జలకళ వచ్చింది. జిల్లాలోని ఎగువమానేరు, నిమ్మపల్లి ప్రాజెక్ట్, అనంతారం ప్రాజెక్ట్‌లతో పాటు భారీ చెరువులు, కుంటలు జల కళతో ఉట్టిపడుతున్నాయి. మిడ్ మానేరులో 27.55 టీఎంసీల సామర్థ్యానికి 26.70 టీఎంసీల నీరు ఉంది. సిరిసిల్ల మానేరు వాగు బ్యాక్ వాటర్‌తో కళకళలాడుతోంది. దీంతో యాసంగిలో రైతులు పండించే పంటలకు ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే అధికంగానే వర్షాలు పడ్డాయి.